SRI SAI VIGNAN BHARATI
32 YEARS
JR. & DEGREE COLLEGE FOR WOMEN
Padmarao Nagar - Secunderabad. Ph:040-42621395/42620754
B.Com. (Regular- 12,500/- Computers/Applications -15,500/-
B.Sc. (M.S.Cs.) 15,500/-
ADMISSIONS ARE OPEN
Inter MPC, BiPC, MEC, CEC
The End of Education is Character - Baba

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:
రుణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ సురేష్ అయ్యర్ (మరణించారు), శ్రీ సురేష్ అయ్యర్ తండ్రి ఎస్.కె.మూర్తి న్యాయవారసులు, ఫ్లాట్ నెం.47, పార్క్‌వ్యూ ఎన్‌క్లేవ్, హస్మత్‌పేట్ రోడ్, బోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500011. తనఖాదారు(లు)/ హామీదారు(లు): శ్రీ కె.రవీందర్ రెడ్డి, ఇం.నెం.1-4-220/19&20, ఫ్లాట్ నెం.401, శ్రీగిరి అపార్ట్‌మెంట్స్, సైనిక్ ఎన్‌క్లేవ్, సైనిక్‌పురి, కీసర, మేడ్చల్-500094.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31-03-2025 నాటికి రూ. 71,43,370.98పై. మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
శ్రీ సురేష్ అయ్యర్ తండ్రి ఎస్.కె.మూర్తి పేరున కలిగి ఉండి, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, బ్లాక్ నెం.4, కాప్రా సర్కిల్, GHMC పరిధిలో, కాప్రా, సైనిక్ ఎన్‌క్లేవ్ వద్ద గల, సర్వే నెం.503లో ప్లాట్ నెం.లు 19 మరియు 20పై నిర్మించబడిన, ఆవరణలో స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్‌తో మరియు 1387 చ.గజాలు మొత్తం భూమిలో 27 చ.గజాలు లేదా 22.57 చ.మీటర్లు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా స్కూటర్ పార్కింగ్, బాల్కనీలు మరియు కామన్ ఏరియా కలిపి, 1667 చ.అ. సూపర్ బిల్టప్ ఏరియా కలిగిన "శ్రీ గిరి అపార్ట్‌మెంట్స్"లో 4వ అంతస్తులో నెం.లు 511K & 512L కలిగిన పాక్షికంగా నిర్మించబడిన నివాస ఫ్లాట్, సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.505E & 506F, పడమర: ఖాళీ, ఉత్తరం: లిఫ్ట్ మరియు కారిడార్, దక్షిణం: ఖాళీ.
సేల్ డీడ్: 2571/2013, తేది: 19.06.2013, ఎస్ఆర్ఓ: కాప్రా, గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.485626, 78.553353

| రిజర్వు ధర: రూ. 21,15,000/- | బయానా: రూ. 2,11,500/- | బిడ్ పెంపుదల: రూ. 21,150/- |
|---|---|---|

ఇ-వేలం తేది మరియు సమయం: 13.06.2025న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్ : https://baanknet.com
బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.
మొబైల్ నం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ID ఉపయోగించి https://baanknet.comలో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు https://baanknet.com యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ ID support.baanknet@psballiance.com. ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదార్లు వెబ్‌సైట్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3RT, 1వ అంతస్తు మెయిన్ రోడ్డు SR నగర్, హైదరాబాద్ - 500038, మొబైల్ నం. 8077983839, 8121299095.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.
ప్రదేశం: హైదరాబాద్
తేది: 22.05.2025
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.

# కేసుల దర్యాప్తు త్వరగా పూర్తి చేయండి

## సమీక్షలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు




సిటీబ్యూరో, మే 28 (నమస్తే తెలంగాణ): శాంతి భద్రతల పరిరక్షణతో పాటు పెండింగ్ కేసుల దర్యాప్తును వేగంగా పూర్తి చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సిబ్బందికి సూచనలు చేశారు. రాబోయే బక్రీద్ పండుగ బందోబస్తు, యూఐ(అండర్ ఇన్వెస్టిగేషన్) కేసుల పురోగతి, పోలీస్ స్టేషన్లలో వర్టికల్స్ పనితీరు తదితర అంశాలపై బుధవారం ఆయన నేరెడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడే విషయంలో ప్రతి ఒక్కరు కఠినంగా ఉండాలని, ఏ చిన్న విషయాన్ని కూడా తేలికగా తీసుకోవద్దని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేస్తూ , కోర్టుల ద్వారా ఆయా కేసులలోని నేరస్తులకు శిక్షలు త్వరగా పడే విధంగా చేయాలన్నారు. నేరాల నివారణపై ఆయా జోన్, డివిజన్, స్టేషన్, సెక్టార్ల వారిగా సమగ్ర వ్యూహాలు ఉండాలన్నారు. కేసులు, కౌంటర్ కేసులలో అసలు నిందితులను ఎలా గుర్తించాలి? అట్టి కేసుల విచారణను ఎలా చేపట్టాలి బాధితులకు న్యాయం చేయాలని అనే విషయాలను సిబ్బందికి తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఉండే సిబ్బందికి కేటాయించిన ఆయా వర్టికల్స్ పనితీరు సరిగ్గా ఉండాలని, బ్లుకోల్ట్స్, డయల్ 100పై ప్రతి రోజు సమీక్షలు, పర్యవేక్షణలుండాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని పెట్రోలింగ్, చెక్ పోస్టుల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు పీవీ పద్మజ, ప్రవీణ్ కుమార్, యాదవ్, సునీతా రెడ్డి, జి నర్సింహారెడ్డి, అరవింద్ బాబు, నాగలక్ష్మి, ఇందిరా, అడిషనల్ డీసీపీ లు, ఏసీపీలు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం

## నిరుద్యోగుల్ని నిలువునా ముంచిన ఏజెన్సీ

వెంగళరావునగర్, మే 28 : సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికి లక్షలు వసూలు చేసి నిరుద్యోగుల్ని నిలువునా ముంచింది నకిలీ ప్లేస్ మెంట్స్ కన్సల్టెన్సీ. కొందరికి ఉద్యోగాలు వచ్చినా జీతాలు ఇవ్వకపోవడంతో బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం అమీర్‌పేట్ వాసవి ఎం.పి.ఎం. మాల్‌లోని ఫర్ లైఫ్ వే ప్లేస్‌మెంట్స్ అనే సంస్థ నకిలీ కన్సల్టెన్సీగా వ్యవహరించింది. ఐదు నెలల క్రితం సంధ్య, సంజయ్ ...ఉద్యోగం కోసం అన్వేషిస్తున్న ఎం.నాని అనే యువకుడిని సంప్రదించి రూ.1.40 లక్షలు చెల్లిస్తే సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించారు. మొత్తం డబ్బును పలు వాయిదాల్లో నాని చెల్లించిన తర్వాత అతనికి ఉద్యోగం లభించినప్పటికీ, ఎప్పుడూ జీతం అందుకోలేదని పేర్కొన్నాడు. నాని నుంచే కాకుండా చాలా మంది నిరుద్యోగుల నుంచి డబ్బు వసూలు చేశారు. ఒక్కొక్కరి నుంచి రూ.20 వేల నుంచి రూ.లక్ష వరకు కేటుగాళ్ళు వసూలు చేశారు. ఉద్యోగం వస్తుందనే ఆశపెట్టి ఒక్కొక్కరి నుంచి వేలల్లో వసూలు చేశారు. సంధ్య, సంజయ్ అనే మారుపేర్లతో మోసానికి పాల్పడింది షేక్ సుభాని, షేక్ నాగూర్ బిగా పోలీసుల దర్యాప్తులో తేలింది. బాధితులను సంప్రదించి ఉద్యోగ ప్రక్రియ గురించి వివరించే కె. మేరీ వాణితో పాటు.. హెచ్.ఆర్ ఇంటర్వ్యూయర్ గా పరిచయం చేసుకున్న వి. కుమార్ కు కూడా ఈ మోసంలో ప్రమేయం ఉందని బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరి చేతుల్లో చిక్కి మోసపోయిన వారెవరైనా ఉంటే ఫిర్యాదు చేయాలని మధురానగర్ ఇన్ స్పెక్టర్ ప్రభాకర్ సూచించారు.

# ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీడీ రాజేందర్‌కు డాక్టరేట్

సిటీబ్యూరో, మే 28(నమస్తే తెలంగాణ) : జెఎన్‌టీయూ హైదరాబాద్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొమ్ము రాజేందర్‌కు డాక్టరేట్ అందజేసింది ఎఫెక్ట్ ఆఫ్ ఆక్యూట్ మారథాన్ రన్నింగ్ ఆన్ ది అప్పర్ రెస్పిరేటరీ- ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ స్టేటస్ అండ్ లంగ్ ఫంక్షన్ స్టేటస్ అమాంగ్ ది రిక్రియేషనల్ రన్నర్స్ అనే పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి ఆయనకు డాక్టరేట్ ఇచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. కేవీ రాజశేఖర్, జెన్‌టీయూ రిటైర్డ్ ప్రొఫెసర్ యార్లగడ్డ గోపీకృష్ణ పర్యవేక్షణ్‌లో ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ డా. వాసంతి(సెంట్రల్ వర్సిటీ పుదుచ్చేరి) సమక్షంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించగా జెఎన్‌టీయూ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డా. కృష్ణమోహన్ రావు పీడీ కొమ్ము రాజేందర్‌కు డాక్టరేట్‌ను ప్రకటించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం బాలుర ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# గూగుల్ రివ్యూల ఆశ చూపి..

వెంగళరావునగర్, మే 28 : గూగుల్ రివ్యూలు రాసి డబ్బులు సంపాదించవచ్చనే ఆశ చూపి ఓ మహిళను సైబర్ దొంగలు మోసగించిన ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కార్మిక నగర్ కు చెందిన ఓ గృహిణికి (22) ఈ నెల 18న వాట్సాప్ ద్వారా ఒక సందేశం వచ్చింది. అలీషా అనే ఒక మహిళ, తాను గూగుల్ ప్రమోషన్ కు చెందిన హెచ్ ఆర్ డిపార్ట్ మెంట్ నుండి మాట్లాడుతున్నట్లు పరిచయం చేసుకున్నది. తమ భాగస్వామ్య రెస్టారెంట్లకు గూగుల్ మ్యాప్స్ లో రివ్యూలు రాయాలని.. అందుకు డబ్బు చెల్లిస్తామని సానియా బేగంకు ఆశ చూపింది. డబ్బు వస్తుందనే ఆశతో సానియా రివ్యూలు రాయడం ప్రారంభించింది. అయితే 23న తమ ఆదాయం పెరుగుతుందని చెప్పి రూ.5000 చెల్లించాలని సైబర్ మోసగాళ్లు కోరారు. సానియా బేగం ఫోన్ పే ద్వారా ఆ డబ్బును చెల్లించింది. ఆ తరువాత, ఇలా మూడు దఫాలుగా మొత్తం రూ. 71,500 వరకు మోసగాళ్లకు చెల్లించింది. డబ్బు చెల్లించిన తర్వాత, మోసగాళ్లు సానియా బేగం యొక్క ఇన్‌స్టాగామ్ ఐడీని తమ గ్రూపు లో నుండి డిలీట్ చేశారు. తన ఇన్‌స్టాగాం ఐడీ డిలీట్ కావడంతో తాను మోసపోయినట్లు సానియా బేగం గ్రహించింది. బాధితురాలు మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధురానగర్ ఇన్ స్పెక్టర్ ప్రభాకర్ సూచించారు.

# సిటీకి సుంకిశాలే శరణ్యం

(మొదటిపేజీ తరువాయి)

మోటార్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడం పరిపాటిగా మారుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని రెండు, మూడు సంవత్సరాల పాటు సాగర్‌లో నీటిమట్టం తక్కువైనా డెడ్‌స్టోరేజీ నుంచి నగరానికి కృష్ణా జలాల్ని తరలించేందుకు కేసీఆర్ ప్రభుత్వం సుంకిశాల పథకాన్ని చేపట్టింది. అందులో 80 శాతం వరకు పనులు కూడా పూర్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సరైన పర్యవేక్షణ లేకపోవడంతో గత ఏడాది ఆగస్టులో రిటైనింగ్ వాల్ కూలిన ఘటన చోటుచేసుకుంది. దీంతో ఈ తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వం అనేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించింది. ఎస్‌ఎల్‌బీసీ ద్వారా గ్రావిటీ మీద కృష్ణాజలాలు వస్తాయని, తద్వారా సుంకిశాల అవసరం లేదని భావించింది. కానీ సొరంగం కుప్పకూలిన సంఘటనతో ఎస్ఎల్‌బీసీ భవితవ్యమే ప్రశ్నార్థకంగా మారింది. దీంతో మాధవరెడ్డి ప్రాజెక్టులో ఐదో మోటారు ద్వారా సుంకిశాల ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచించింది. సుమారు రూ.150-200 కోట్ల వ్యయాన్ని జలమండలి భరిస్తే ఐదో మోటారు ఏర్పాటు చేయవచ్చని నీటిపారుదల శాఖ పలు ప్రతిపాదనల్ని కూడా ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిసింది. కానీ జలమండలి అందుకు ససేమిరా అన్నట్లు సమాచారం. శాశ్వత పరిష్కారంగా సుంకిశాల పథకమే మేలని భావించి... ఆ పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించుకుంది. దీంతో కేసీఆర్ పథకమే నగర నీటి సరఫరాకు శ్రీరామరక్షగా మారనున్నది. సుంకిశాల పథకం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఇప్పటికే రెండు పర్యాయాలు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. రెండు రోజుల కిందట ఇంజినీరింగ్ నిపుణులు కన్నయ్యనాయుడిని తీసుకువెళ్లారు. ఉమ్మడి రాష్ట్రంలోనే సాగునీటి ప్రాజెక్టుల్లో గేట్ల అమర్చడంలో ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. గత ఏడాది తుంగభద్ర డ్యాంలో భారీ వరదలకు గేటు కొట్టుకుపోయిన సందర్భంగా అతి తక్కువ సమయంలో స్టాప్‌లాక్ ఏర్పాటు చేసి నీరు దిగువకు పోకుండా అరికట్టారు. ఈ నేపథ్యంలో సుంకిశాల పథకంలోనూ ఆయన అనుభవం, సేవల్ని వినియోగించుకునేందుకు జలమండలి నిర్ణయించింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన తర్వాత నిర్మాణ సంస్థతో పాటు జలమండలి ఇంజినీర్లతో ఎండీ, కన్నయ్యనాయుడు సమావేశమై చర్చించారు. దాదాపు నెల రోజులకు పైగా సుంకిశాల పంపుహౌస్‌లో ఉన్న నిర్మాణ వ్యర్థాలను తొలగించే ప్రక్రియ మరో 20 రోజుల్లో ఈ పనులు పూర్తయ్యే అవకాశమున్నట్లు ఎండీ అశోక్‌రెడ్డి తెలిపారు. సబ్‌స్టేషన్ పనులు దాదాపుగా పూర్తయినందున మిగిలిన ఉన్న మరో నాలుగు కిలోమీటర్ల పైప్‌లైన్ పనులను పూర్తి చేయనున్నట్లు చెప్పారు. సాగర్ ఫోర్‌షోర్‌లో మరో గేట్ల వ్యవస్థను ఏర్పాటు చేయడమా? ఉన్న డిజైన్ ప్రకారమే ముందుకుపోవడమా? సత్వరం పనులు పూర్తయ్యేందుకు సాంకేతికంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఇంజినీర్ల కమిటీ మదింపు చేస్తున్నదని ఎండీ పేర్కొన్నారు. ఆ మేరకు రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేసి, ఏప్రిల్‌లోగా సుంకిశాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు.

# నగరం.. దోమల మయం

(మొదటిపేజీ తరువాయి)

మలేరియా, డయేరియా ప్రభావం కూడా ఉంటుంది. ఇలాంటి అయోమయ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు వైద్యులు. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా భయాందోళనలను పక్కన బెట్టి జాగ్రత్తలు మాత్రం పాటిస్తే అందరికీ మంచిదని సూచిస్తున్నారు వైద్యులు. జనవాసాల మధ్య వెళ్లినప్పుడు లేదా దూర ప్రయాణాలు చేసినప్పుడు ముఖానికి మాస్క్ ధరించడం, చేతులను ఎప్పటికప్పుడు శానిటైజ్ చేసుకోవడం, సాధ్యమైనంత వరకు సోషల్ డిస్టెన్స్ పాటించడం వంటి నియమాలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. దీని వల్ల కరోనా నుంచే కాకుండా సీజనల్‌గా వచ్చే ఇన్‌ఫ్లూయంజా వంటి ఫ్లూ, వైరల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి కూడా రక్షణ పొందవచ్చంటున్నారు వైద్యులు. అంతే కాకుండా దోమల బారిన పడకుండా కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటితో పాటు ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం పొరుగు రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతుండడం వల్ల జలుబు, దగ్గు, జ్వరం, ఒంటి నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, అవసరమైతే వారి సూచన మేరకు కరోనా పరీక్షలు చేయించుకోవాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. అనుమానిత లక్షణాలున్న వారు కొవిడ్ టెస్ట్ నివేదిక వచ్చే వరకు స్వీయ ఐసొలేషన్ పాటించాలని, పాజిటివ్ వచ్చిన వారు మాత్రం వైద్యుల సూచన మేరకు ఐసొలేషన్‌ను పాటిస్తూ తగిన మందులు వాడాలని సూచిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, మే 28: గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మెహఫిల్ హోటల్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో అటుగా వచ్చిన గుర్తు తెలియని వాహం ఢీకొట్టింది. ఈ సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే పడిపోయాడు. పోలీసులు అక్కడికి చేరుకునే లోపే ఆ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యసనాలకు బానిసై సూడో నక్సలైట్‌గా..

జీడిమెట్ల, మే 28 : చెడు వ్యసనాలకు బానిసై డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడుతూ పోలీసుల చేతికి చిక్కి జైలుకు వెళ్ళి వచ్చాడు. కోర్టుల చుట్టూ తిరుగుతూ అప్పుల పాలయ్యాడు. చేసిన అప్పులు తీరాలంటే పెద్ద మొత్తంలో డబ్బు రాబట్టాలనుకున్నాడు. సూడో నక్సలైట్ అవతారమెత్తాడు. తాను ఉంటున్న ఇంటి యజమానినే టార్గెట్ చేశాడు. యజమాని ఇంటి వద్ద కారుపై నక్సలైట్ గా ఒక లేఖ రాసి ఉంచాడు. రూ.50 లక్షలు ఇవ్వకుంటే నీ కుమారుడిని లేపేస్తానంటూ లేఖలో పేర్కొన్నాడు. తీరా ఇంటి యజమాని పోలీసులను ఆశ్రయించడంతో పోలీసుల చేతికి చిక్కి జైలుకు వెళ్ళాడు. సూడో నక్సలైట్ల కేసులో ఇద్దరు వ్యక్తులను జీడిమెట్ల పోలీసులు రిమాండ్‌కు తరలించారు. బుధవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ ఏసీపీ పింగళి నరేష్ రెడ్డి, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, డిఐ కనకయ్యలతో కలిసి వివరాలను వెల్లడించారు. విజయవాడ గన్నవరానికి చెందిన యర్రం శెట్టి రాజు (33) గన్నవరంలో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్ళి వచ్చాడు. వ్యసనాలకు బానిసైన రాజు అప్పులు చేసి జల్సా చేశాడు. తీరా అప్పుల ఒత్తిడి పెరగడంతో ఎలాగైన పెద్ద మొత్తంలో డబ్బు రాబట్టాలని పథకం వేశాడు. ఇందుకోసం ప్రస్తుతం కుత్బుల్లాపూర్ షాపూర్నగర్ లో రాజు కుటుంబం ఉంటున్న ఇంటి యజమాని వ్యాపార వేత్త కూన రవీందర్ గౌడ్ ను బెదిరించి డబ్బు లాగాలని పథకం పన్నాడు. స్నేహితుడైన కందురెల్లి రాజు (24) ను రప్పించుకుని ఈ నెల 21వ తేది అర్ధరాత్రి రవీందర్ గౌడ్ ఇంటి ఆవరణలోకి ప్రవేశించి ఓ లేఖను ఉంచి కారుపై పెట్టి వెళ్ళిపోయాడు. మరునాడు రవీందర్ గౌడ్ లేఖ తెరిచి చూడగా తాము నక్సలైట్ శంకర్ గ్యాంగ్ అని 50 లక్షలు ఇవ్వకపోతే కుమారుడు రాఘవేంద్రను హతమారుస్తామని అందులో రాశారు. దీంతో ఈ నెల 22వ తేదిన రవీందర్ గౌడ్ జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాదాపు 500 సీసీ కెమెరాలను పరిశీలించి పోలీసులు.. యర్రం శెట్టి రాజు అతని స్నేహితుడు కందురెల్లి రాజులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్య, ఎస్ఐ ప్రేమ్ సాగర్, పీసీలు నరేష్, రవి నాయక్, వెంకటేష్లను ఏసీపీ నరేష్ రెడ్డి అభినందించి రివార్డులు అందజేశారు.

# 'నాలుగో సింహం' గ్రంథం అద్భుతం

## ఆవిష్కరణ సభలో ఈఒడబ్ల్యూ ఏసీపీ కె.ఎం.కిరణ్‌కుమార్

సిటీబ్యూరో, మే 28 (నమస్తే తెలంగాణ): పోలీసు సేవలను కొనియాడుతూ యాభై నాలుగు మంది ప్రముఖ కవులు రచించిన అద్భుత కవితలను కూర్చి ఒక సంకలనంగా తీసుకురావడం అద్భుతమని నగర ఈఒడబ్ల్యూ ఏసీపీ కె.ఎం.కిరణ్‌కుమార్ అన్నారు. డాక్టర్ దూత రామకోటేశ్వరరావు సంపాదకత్వంలో వెలువడిన 'నాలుగో సింహం' కవితా సంకలనాన్ని బుధవారం బషీర్‌బాగ్, పోలీసు కమిషనరేట్‌లోని తన చాంబర్‌లో పలువురు పోలీసు అధికారులతో కలిసి ఏసీపీ కిరణ్‌కుమార్ గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సేవలను గుర్తుచేస్తూ ఈ విధంగా సంకలనాన్ని రాయడం అభినందించదగిన విషయమని ప్రశంసించారు. ఇలాంటి మంచి ప్రయత్నాలు పోలీసు వ్యవస్థను, ప్రజలకు మరింత చేరువ చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సంకలనం ఒక రూపుదాల్చుకోవడానికి కృషి చేసిన డాక్టర్ దూత రామకోటేశ్వర రావు, జె.వి.కుమార్ చేపూరి, కవితలు రాసిన కవులపై ఏసీపీ ప్రశంసల జల్లు కురిపించారు.

# మహిళా కస్టమర్లపై దురుసు ప్రవర్తన

## బేబీలాన్ పబ్ యాజమాన్యంపై కేసు

బంజారాహిల్స్,మే 28: పబ్‌కు వచ్చిన మహిళా కస్టమర్లపై అనుచితంగా ప్రవర్తించడంతో పాటు దాడికి పాల్పడిన పబ్ యాజమాన్యంతో పాటు సిబ్బందిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..చర్లపల్లి ప్రాంతానికి చెందిన ఓ మహిళ(40) తన తల్లితో కలిసి మంగళవారం రాత్రి జూబ్లీ హిల్స్ రోడ్ నెం 10లోని బేబీలాన్ పబ్‌కు వచ్చారు. విందు పూర్తయిన తర్వాత బిల్లు విషయంలో వివాదం ప్రారంభమయింది. తమకు అదనంగా బిల్లు వేశారని, తాము ఆర్డర్ చేయని డ్రింక్స్‌కు కూడా బిల్లు ఎందుకు వేశారంటూ దీనా తల్లి ప్రశ్నించారు. దీంతో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. బిల్లు చెల్లించాల్సిందేనంటూ పబ్ యాజమాన్యంతో పాటు సిబ్బంది తీవ్ర స్వరంతో బెదిరింపులకు దిగడంతో పాటు ఫోన్‌లో వీడియో తీస్తున్న మహిళల చేతిలోంచి ఫోన్ లాక్కున్నారు. లైట్స్ ఆఫ్ చేసి మహిళలపై దాడికి పాల్పడ్డారని బాధితులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు పబ్ యాజమాన్యం,సిబ్బందిపై బీఎన్ఎస్ 74,79, 126(2) రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బాబోయ్ ఇవేం రోడ్లు!

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పడ్డాయి. ఇందులో భాగంగానే 2024-25 సంవత్సరంలో రూ.1041.91 కోట్లతో 3806 రహదారుల పనులు చేపట్టగా, ఇందులో రూ. 485 కోట్ల నిధులు ఖర్చు చేసి 1680 చోట్లలో పనులు పూరిత చేశారు. 2126 చోట్ల పనులు వివిధ దశల్లో ఉన్నట్లు ఇంజనీరింగ్ నిర్వహణ విభాగం అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే 709 కిలోమీటర్ల మేర ఉన్న సీఆర్ఎంపీ రోడ్లు మినహా మిగతా అన్ని రోడ్లు గుంతలమయంగానే ఉండడం గమనార్హం. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ ప్రకారం బీటీ రోడ్డు వేస్తే ఆరేళ్ల వరకు, ఆదే విధంగా సీసీ రోడ్డు అయితే 10 ఏళ్లు వరకు ఖరాబ్ కాకుండా ఉండాల్సి ఉంది. కానీ ఇప్పుడు వేసిన రోడ్లు నెలల వ్యవధిలోనే పూర్తిగా గుంతలు పడుతున్నాయి. జీహెచ్ఎంసీలో అధికారులు, కాంట్రాక్టర్లు అవినీతిని పాల్పడుతుండడంతోనే రోడ్లు త్వరగా డ్యామేజ్ అవుతున్నాయన్న విమర్శలు లేకపోలేదు.

### ఈ ప్రాంతాల్లో ప్రయాణం నరకప్రాయం

బంజారాహిల్స్‌లోని ఏసీబీ క్వార్టర్స్, జూబ్లీహిల్స్, నానల్‌నగర్, మెహిదీపట్నం, షేక్‌పేట, ఫ్యారడైజ్, రాంగోపాల్‌పేట, మూసారంబాగ్, బాలానగర్, ఎర్రగడ్డ, బహదూర్‌పురా, ఎల్‌బీనగర్, కుత్బుల్లాపూర్, పాతబస్తీలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు ఎక్కువగా డ్యామేజ్ అయ్యాయి. నారాయణగూడ నుంచి రామంతాపూర్‌కు వెళ్లే ప్రయాణీకులు అరగంట పాటు నరకం చూపే రహదారిపై ప్రయాణం తప్పదు. అంబర్‌పేట ఛే నంబర్ చౌరస్తా నుంచి ముఖ్రం హోటల్ వరకు మోకాలలోతు గుంతలు ఏర్పడ్డాయి. పంజాగుట్ట సాయిబాబ కాలనీ, డీడీ కాలనీ, నల్లకుంట కూడలి, జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్ తదితర ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంటుండగా..వేరే రూట్ల నుంచి వెళుతున్నట్లు వాహనదారులు చెబుతున్నారు. వాహనాలు కాస్తా స్పీడ్‌గా వెళితే స్కిడ్ అయి రైడర్లు కింద పడుతున్నారు. దీంతో వీలైనంత తర్వాత గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

జ్యోతిష్యం
★మీ ఇంట్లో ఏవైనా సమస్యలా? వెంటనే మాతాజీని కలవండి... లేదా సంప్రదించండి... 100% మీ సమస్యలు పరిష్కరింపబడతాయి... నమ్మకంతో రండి. మా సర్వీసెస్: ప్రేమవివాదాలు, భార్యాభర్తల వివాదాలు, అత్తాకోడళ్ల గొడవలు, వ్యాపార సంబంధిత గొడవలు లేక నష్టాలు, భూవివాదాలు, కోర్టుకేసులు, శత్రువులచే నష్టపోవడం లేదా ప్రయోగం చేయబడటంవల్ల బాధపడుతున్నారా? చేతబడి ప్రభావంవల్ల మీకు నష్టం కలుగుతుందా? ఇలాంటి ఎన్నో సమస్యలకు మా వద్ద పరిష్కారం దొరుకుతుంది (శాశ్వత నిర్మూలన). 9493752059, 7396481861. NT-325342

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

PLOT FOR SALE

★రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి నెలకు 2% పేమెంట్ చెల్లించడం ద్వారా DTCP & RERA approved విల్లా ప్లాట్లను సొంతం చేసుకోండి... 6304274859. NT-325315
★Pay 50% Registration, EMI 2,500/- Monthly DTCP Layout Shadnagar 5,500/- per Sq.yd. Yadagirigutta, Shankarpally, Sangareddy, Choutuppal, Near Gajwel 4,000/- per Sq.yd. 8978181683. NT-330891
★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456. NT-325330

HMDA PLOTS
★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డె॥ స్పాట్ రిజి॥. ఫోన్: 8464919899. NT-343034

FLAT FOR SALE

★Jodimetal Narapally Ultra Affordable 2BHK Flat 846 Sft. for 28 Lakhs only. 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529. NT-2155

HOUSE FOR SALE

★Villas for Sale: Tukkuguda Main Road, Ready to occupy. 4BHK, Home Theatre, 250 Sq.yds., 3718 Sft. Rs. 9,999/- per sft. (S.Pool, Club House, Car Charging Station, Badmintion Court: 9182757179. NT-342956

WANTED


★ప్రముఖ కార్పొరేట్ కం॥లో ఫిక్స్‌డ్ శాలరీపై వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ & రిసెప్షనిస్ట్ కా॥. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ must. ఏజ్: 18-35 సం॥లు. Qly: PG Only. సంప్ర: 8179721155. NT-336375

డెలివరీ బాయ్స్ కావలెను
★మాదాపూర్, కోకాపేట, గౌలిదొడ్డి, S.R.నగర్, హైదర్‌నగర్, గచ్చిబౌలిలో డెలివరీ బాయ్స్. జీ: 18 వేలు + పెట్రోల్ అలవెన్స్ & సన్‌సిటీలో హౌస్‌కీపింగ్ బాయ్స్ @ SBN సెక్యూరిటీ. 8790888171 / 8008960979. NT-336374

BUSINESS OFFER
★Wanted Investor for Gents Hair Cutting Saloon Business at Hyderabad. Good Returns. Contact: 7075526841, 7075519740. NT-342951

CHANGE OF NAME
★I, TANNEERU NYSA, D/o. Tanneeru Jagadeeshwar, R/o. Flat No. 811, rose Quartz Building, My Home Jewel, Madinaguda, Miyapur, KVRR, TS, hereby inform that the Names TANNEERU NYSA or NYSA TANNEERU belong to me only and the Names JAGADEESHWAR TANNEERU or TANNEERU JAGADEESHWAR RAO belong to My Father's only, and the Names TANNEERU SREE DEVI or TANNEERU SREEDEVI belong to My Mother's only. NT-350658
★I, VONTIKOMMU RAVINDAR REDDY, S/o. Vontikommu Satyanarayana Reddy, H.No. 1-98, Abbaipalem, Maripeda Mandal, Mahabubabad Dist., Telangana-506 315. Changed my New Name to VANTIKOMMU RAVINDAR REDDY, S/o. Vantikommu Sathyanarayana Reddy (New Name) for all future purposes. NT-350658
★I, VONTIKOMMU SATYANARAYANA REDDY, S/o. Vontikommu Pedda Lakshma Reddy, H.No. 1-98, Abbaipalem, Maripeda Mandal, Mahabubabad Dist., Telangana-506 315. Changed my New Name to VANTIKOMMU SATHYANARAYANA REDDY, S/o. Vantikommu Pedda Lakshma Reddy (New Name) for all future purposes. NT-350658
★I, VONTIKOMMU VENKATAMMA, W/o. Vontikommu Satyanarayana Reddy, H.No. 1-98, Abbaipalem, Maripeda Mandal, Mahabubabad Dist., Telangana-506 315. Changed my New Name to VANTIKOMMU VENAKATAMMA, W/o. Vantikommu Sathyanarayana Reddy (New Name) for all future purposes. NT-Jella

క్లాసిఫైడ్స్

కావలెను
బస్సు డ్రైవర్స్ (పు) మరియు కండక్టర్స్ (స్త్రీ & పు) కావలెను.
అర్హతలు: సికింద్రాబాద్ ప్రాంత పరిధి నందు డ్రైవర్స్‌కు HMV మరియు బ్యాచ్ నెంబర్, 7వ తరగతి to 10 వ తరగతి అర్హత & కండక్టర్స్ కి 10 తరగతి అర్హత PF, ESI సౌకర్యం.
IKYA HUMAN CAPITAL SOLUTIONS PVT. LTD
9666606999
9963527805

CHANGE OF NAME
★I, VONTIKOMMU DEEPTHI REDDY, W/o. Vontikommu Ravindar Reddy, H.No. 1-98, Abbaipalem, Maripeda Mandal, Mahabubabad Dist., Telangana-506 315. Changed my New Name to VANTIKOMMU DEEPTHI, W/o. Vantikommu Ravindar Reddy (New Name) for all future purposes. NT-Jella
★I, Mr. KAVALI MAHESH BABU, S/o. Mr. Kavali Narasimha, R/o. H.No. 4-2-76, NFC Colony, School Line, Kalimandir, Baldlaguda Jagir, Gandipeta (M), Rangha Reddy Dist., Telangana-500 086. My Father's Name was incorrectly Recorded as (VENKAIAH NARASIMLU KAVALI) in my Indian Passport (No. L9125116), My Father Name Changed from VENKAIAH NARASIMLU KAVALI to KAVALI NARASIMHA as per affidavit. NT-347104
★I, SHYAM SUNDERA RAO BUSAM, S/o. B.Bhadraiah, H.No. 1-36/1/11/11B/9, Suraksha Enclave, Chandanagar, Serlingampally, R.R. Dist., Hyderabad, T.S-500 050, have Changed my Name SHYAM SUNDERA RAO BUSAM to SHYAM SUNDER RAO BUSAM for all purposes. NT-347104
★I, NISAR JAMALUDDIN AKHTER, S/o. Akhter Jamaluddin, R/o. H.No. 6-10-128/MV/C-03, Attapur, RR Dist-500 052, have Changed My Name from NISAR JAMALUDDIN AKHTER to NISAR JAMALUDDIN AKHTAR for future Records purpose. NT-00709
★I, BHASURU VENKATASAI MEHAR NAGA MANIKANTA NIKHIL, S/o. Bhasuru Chandrasekhar, R/o. 102 Prasanthi Nilayam, Western Hills, Addagutta Society, Hyd., have Changed My Name to BHASURU NIKHIL for all purposes. NT-342970
★I, KAMARAPU SWARUPA RANI, W/o. Kamarapu Mahender, D.No. 19-409/2, Teacher Colony, Ram Nagar, Mancherial, Mancherial Dist., TG-504 208. My Old Name is SWOOROPA RANI, after I Changed My New Name to KAMARAPU SWARUPA RANI. NT-342972

LOST
★I, GANGIDI SRINIVAS REDDY, S/o. G.Malla Reddy, R/o. Plot No. 97, Airport Colony, Shamshabad, R.R. Dist., T.S. I Lost my RC (AP28AY7218) while I was traveling from Shamshabad Bus Stop area to Airport Colony. Anyone found, please Contact: 8686898211. NT-350656

డాక్యుమెంట్ పోయినది
సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, శంషాబాద్ లెవల్-C వద్ద యూనిట్ 4-6లో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వద్ద గల ఆస్తి కన్సెషన్ మంజూరుకు సంబంధించి డిక్యాథ్లాన్ స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు GMR ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ మధ్య ఎగ్జిక్యూట్ చేయబడిన, 03-05-2024న ఎగ్జిక్యూట్ చేయబడిన కన్సెషన్ అగ్రిమెంట్ ఒరిజినల్ కాపీ పోయినది. మరియు ఎంత వెతికినను సదరు డాక్యుమెంట్ దొరకలేదు మరియు అది పోయినదని భావించడమైనది.
ఎవరికైనా సదరు అగ్రిమెంట్‌కు సంబంధించి ఏదేని అభ్యంతరం లేదా క్లెయిమ్ కలిగి ఉన్నచో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 (పదిహేను) రోజులలోగా దిగువ సంతకందారుకు తెలియజేయవలెను. లేనిచో, ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించబడును మరియు చట్ట ప్రకారం పొందుటకు /డూప్లికేట్ అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేయుటకు తగిన చర్యలు తీసుకోబడును.
డిక్యాథ్లాన్ అనుభవ,
సర్వే నెం.78/10 A2,
చిక్కజాల గ్రామం, బళ్లారి రోడ్,
బెంగళూర్-562157

LOST
★I, AJAY KUMAR BADAVATH, S/o. Bhavsingh Naik Badavath, R/o. P.No. 49, 403/5/9/F101, Shiva Keshava Nilayam, Qudbullapur, Chintal, Medchal-Malkajgiri-54, Telangana. I have Lost my Original Certificates of SSC, Intermediate, B.Tech., Degree (Provisional Certificate and Marks Memo), Passport & PAN Card when I parked my Bike at Uppal NSL Building. If found, please Contact: 8686888605,9 705731231. NT-343066
★నేను కె.జి. రాజేందర్ కుమార్, S/o. కె.యాదయ్య, వయస్సు: 61, ప్రైవేట్ ఉద్యోగి, R/o. హెచ్.నెం. 13-6-760/11/41, ఆదర్శ్ నగర్, హిమాయత్ నగర్, హైదరాబాద్-500 029, సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 2362/1986, తేది: 29-09-1986, చేవెళ్ల SRO, ప్లాట్ నెం. 274, 300 గజాలు, సర్వే నెం. 49(P), రమంతాపూర్ గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా 1989లో భారీవర్షాల వల్ల కోల్పోయాను. దయచేసి దొరికినవారు 6303337152 నకు సంప్రదించగలరు. NT-336376

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205